శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

పోలేరమ్మ పూజా విధానం

ఆచమ్య:-

శ్లో. శుక్లాంబ్ధరదరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం,
ప్రసన్న వదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాన్తయే.
ఓం కేశవాయస్వాహా, నారాయణాయస్వాహా, మాదవాయస్వాహా,(అని మూడుసార్లు చేతిలో నీరు తీసుకోని త్రాగవలెను)గోవిందాయనమః, విష్ణవే నమః ,మధుసూదనాయనమః, త్రివిక్రమాయనమః, వామనాయనమః, శ్రీధరాయనమః, హృషీకేశాయనమః, పద్మనాభాయనమః, దామోదరాయనమః,సంకర్షణాయ నమః, వాసుదేవాయనమః,ప్రద్యుమ్నాయనమః, అనిరుద్ధాయనమః, పురుషోత్తమాయనమః, అధోక్షజాయనమః, నారసింహాయనమః, అచ్యుతాయనమః, జనార్దనాయ నమః,ఉపేంద్రాయనమః, హరయే నమః, శ్రీ కృష్ణాయ నమః,శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః.
ఉత్తిష్ఠత్తు భూతపిశాచాః యేతే భుమిభారకాః, ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే (అక్షంతలు వాసనచూసి వెనకకు వెయ్యాలి).

ప్రాణాయామం:

(మూడుసార్లు నాసికతో లోపలికి గాలి పీల్చి నెమ్మదిగా వదలడం చెయ్యాలి)
ఓం భూః ఓం భువః ఓగం సువః ఓం మహః ఓం జనః ఓం తపః ఓగం సత్యం
ఓం తత్ సవిర్వర్వేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్.
ఓం మాపో జ్యోతీ రసోమృతం బ్రహ్మ భుర్భువ స్సువరోమ్.

సంకల్పం:

మమోపాత్త దురితక్షయద్వారా శ్రీపరమేశ్వరముద్దిశ్య శ్రీపరమేశ్వర ప్రీత్యర్ధం శుభేశోభనే ముహూర్తే శ్రీమహావిష్ణో రాజ్ఞ ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్ధే శ్వేతవరాహ కల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రధమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖణ్డే మేరోర్దక్షిణదిగ్భాగే శ్రీశైలస్య .ఈశాన్య.ప్రదేశే గంగాగోదావర్యోర్మధ్య ప్రదేశే సమస్తదేవతా బ్రాహ్మణ హరిహర సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన శ్రీ విశ్వావసు నామ సంవత్సరే దక్షిణాయనే వర్షఋతౌ భాద్రపద మాసే కృష్ణ పక్షే అమావాస్యయాం శుభతిధౌ భాను వాసరే శుభ నక్షత్ర శుభయోగ శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిధౌ భగవతాః శ్రీ పోలేరమ్మ దేవతా భగవత్ ఉద్దిస్య ప్రీత్యర్ధం ప్రీతయే శ్రీమాన్ శ్రీమతః గోత్ర ..... నామధేయస్య .....
అస్మాకం సహకుటుంబానాం క్షేమ ధైర్య విజయాయురారోగ్యైశ్వర్యాభి వృద్ధ్యర్ధం ధర్మార్ధకామమోక్ష చతుర్విధ ఫల పురుషార్ధ సిద్ధ్యర్ధం , ఇష్టకామ్యార్ధ సిద్ధ్యర్ధం సత్సంతాన సౌభాగ్య శుభ ఫలావాప్యర్ధం శ్రీ పోలేరమ్మ దేవతా ముద్దిశ్య శ్రీ పోలేరమ్మ దేవతా ప్రీత్యర్ధం శ్రీసూక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానా వాహనాది షోడసోపచార పూజాం కరిష్యే.

తదంగ కలశారాధనం కరిష్యే

(కలశమునకు గంధక్షతలు పెట్టి ఈక్రింది మంత్రము చదువవలెను)

శ్లో. కలశస్య ముఖేవిష్ణుః కంఠే రుద్రః సమాశ్రితః మూలే
తత్రస్థితో బ్రహ్మమధ్యే మాతృగణాః స్మృతాః కుక్షౌతు సాగరాః
సర్వే సప్తద్వీపా వసుంధరా ఋగ్వేదో అధయజుర్వేదః సామవేదో
హ్యధర్వణః అఙ్గైసహితాః సర్వే కలశామ్బు సమాశ్రితాః.

కలశే గంధ పుష్పాక్షతైరభ్యర్చ్య ,అపోవా ఇదగ్ సర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణావా ఆపః పశవ ఆపోన్న మాపోమృత మాపస్సమ్రాడాపో విరాడప స్స్వరాడాపశ్చన్ద్రాగంస్యాపో జ్యోతీగ్ ష్యాపో యజుగ్ ష్యాపస్సత్య మాపస్సర్వా దేవతా అపోభూర్భువ స్సువరాపఓం

ఓం గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి నర్మదే సింధు కావేరి జలే అస్మిన్ సన్నిధిం కురు ఆయాన్తు శ్రీ పోలేరమ్మ దేవతా పూజార్థం కలశోదకేన దేవం, ఆత్మానం పూజా ద్రవ్యానిచ సంప్రోక్ష్య. (కలశలోని నీళ్లు పూజద్రవ్యాల మీద జల్లవలెను).

అథ పీఠపూజ:

పూర్వాద్వారే ద్వారశ్రియైనమః, దాత్రే నమః విధాత్రేనమః, చిచ్చక్ష్యైనమః, మాయాశక్ష్యైనమః,
శంఖనిధయేనమః, పద్మనిధయేనమః,
గంగాయైనమః,యమునాయైనమః,దుర్గాయైనమః,క్షేత్రపాలకాయైనమః, గణపతయేనమః,
ఆభయంకరాయైనమః, వాస్తుపురుశాయైనమః, దక్షిణ ద్వారే ద్వారశ్రియైనమః, చండాయైనమః,
ప్రచండాయైనమః, చిచ్చక్ష్యైనమః, పశ్చిమద్వారే ద్వారశ్రియైనమః బలాయనమః, ప్రబలాయనమః,
ప్రబలాయనమః, ఉత్తరద్వారశ్రియైనమః, జయాయనమః, విజయాయైనమః,మధ్యే ఆధారశక్ష్యైనమః,
మహామండూకాయైనమః, కూర్మాయనమః, వరాహాయనమః, ఆనంతాయైనమః, అష్టదిగ్గజేభ్యోనమః
తన్మధ్యే రత్నద్వీపాయైనమః, రత్నద్వీపమధ్యే కల్పవృక్షవనాది వాటికాయైనమః,తన్నధ్యే
రత్నసింహాసనాయైనమః,రత్నసింహాసనోపరి సాంగాం సాయుధాం, సవాహనం,సశక్తిః పతిపుత్ర
పరివారసమేతాం, శ్రీ పోలేరమ్మ దేవతా మావాహయామి,స్థాపయామి పూజయామి.

ప్రాణ ప్రతిష్ఠాపనం కరిష్యే

ఓం అసునీతే పునరస్మా సుచక్షుః పునఃప్రాణమిహనో ధేహిభోగమ్,జ్యోక్పశ్యేమ సార్య ముచ్చరన్త
మనుమతే మృడ్యానస్స్వస్తి,అమృతంవై ప్రాణా అమృతమాపః ప్రాణానేవ యథాస్థాన ముపహ్వాయతే, శ్రీ
పోలేరమ్మ దేవతాభ్యాం నమః అస్మిన్ బింబే సన్నిధింకురు, స్థిరాభవ,వరదాభవ, సుముఖీభవ,
సుప్రసన్నాభవ, స్థిరాసనంకురు (అక్షతలు, పుష్పములు దేవునిపై వుంచవలెను).

ధ్యానమ్:

జగన్మాతర్మహాదేవి మహాత్రిపురసుందరి,సుధాచైతన్య మూర్తిం తేకల్పమామి నమశ్శివే,
మహాపద్మవనాంతస్థే కారణానందవిగ్రహే, సర్వభూతహితే మాతరేహ్యేహి పరమేశ్వరి, ఏహ్యేహి
దేవదేవేశిత్రిపురే దేవపూహితే, పరామృతప్రియే శీఘ్రం సాన్నిధ్యం కురుసిద్ధిదే. శ్రీ పోలేరమ్మదేవతాయై
నమః ధ్యాయామి.

ఆవాహనము:

హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణరజతస్రజాం చంద్రాం హిరణ్మ ఈం లక్ష్మీం జాతవేదొ మమావహ.

శ్లో. ఆగచ్ఛదేవి వరదే దైత్యదర్ప నిషూదిని.

పూజాం గృహాణ సుముఖి నమస్తే శంకరప్రియే.

శ్రీ పోలేరమ్మ దేవతాయై నమః ఆవహయామి.

ఆసనం:

తాం మ ఆవహాజాతవేదో లక్ష్మీ, మనపగామినీమ్, యస్యాం హిరణ్యంవిందేయం గామశ్వం పురుషానహమ్.

శ్లో. అధాహం బైందవేచక్రే సర్వానంద మయాత్మకే,

రత్నసింహాసనే రమ్యే సమాసీనాం శివప్రియామ్.

శ్రీ పోలేరమ్మ దేవతాయై నమః రత్నసింహాసనమ్ సమర్పయామి.

పాద్యం:

అశ్వపూర్వాం రధమధ్యాం హస్తినాద ప్రబోధనీమ్,శియం దేవీ ముపహ్వయే శ్రీర్మాదేవీ జుషతామ్.

శ్లో. సువాసితజలం రమ్యం సర్వతీర్ధ సముద్భవం,

పాద్యం గృహాణ దేవిత్వం సర్వదేవ నమస్కృతే.

శ్రీ పోలేరమ్మ దేవతాయై నమః పాదయో పాద్యం సమర్పయామి.

అర్ఘ్యం :

కాంసో అస్మితాం హిరణ్యప్రాకారా మార్ద్రాం జ్వలన్తీం తృప్తాంతర్పయన్తీమ్, పద్మేస్థితాం పద్మవర్ణాం త్వామిహోపహ్వయే శ్రియం.

శ్లో.శుద్ధోదకం చ పాత్రస్థం గంధపుష్పాది మిశ్రితమ్,

అర్ఘ్యం దాస్యామితే దేవి గృహాణ సురపూజితే.

శ్రీ పోలేరమ్మ దేవతాయై నమః హస్తయో అర్ఘ్యం సమర్పయామి.

ఆచమనీయం:

చన్ద్రాం ప్రభాసాం యశసా జ్వలన్తిం శ్రియం లోకేదేవ జుష్టాముదారామ్,తాంపద్మినీ మీం శరణ మహం ప్రపద్యే లక్ష్మిర్మేనశ్యతాం త్వాంవృణే.

శ్లో.సువర్ణ కలశానీతం చన్దనాగరు సంయుతం,

గృహాణాచమనం దేవి మయాదత్తం శుభప్రదే

శ్రీ పోలేరమ్మ దేవతాయై నమః ఆచమనీయం సమర్పయామి.

స్నానం:

ఆదిత్యవర్ణే తపసోధిజాతో వనస్పతి స్తన వృక్షో అధబిల్వ: తస్యఫలాని తపసానుదన్తు మాయాన్త రాయాశ్చ బాహ్యాలక్ష్మీ:.

శ్లో. స్నానార్ధం తే మయానీతం గౌతమీ సలిలం శుభం,

అనేన సలిలే నద్య స్నానంకురు మహామతే.

శ్రీ పోలేరమ్మ దేవతాయై నమః స్నానం సమర్పయామి.

స్నానానంతరం ఆచమనీయం సమర్పయామి

వస్త్రం:

ఉపైతుమాందేవ సఖఃకీర్తిశ్చ మణినాసహప్రాదుర్భూతో అస్మి రాష్ట్రే అస్మిన్ కీర్తి మృద్ధిం దదాతుమే.

శ్లో.దుకూలం స్వీకురు ప్రేదం స్వర్ణబిందు సమాయుతమ్,

ఉత్తరీయం కంచుకంచ తధావిధమతంద్రితే.

శ్రీ పోలేరమ్మ దేవతాయై నమః కంచుకసహిత వస్త్రంసమర్పయామి.

యజ్ఞోపవీతం :

క్షుత్పిపాసామలాం జ్యేష్ఠమ లక్ష్మిం ఆశయామ్యహమ్,అభూతిమసమృద్ధించ సర్వాం నిర్ణుదమే గృహాత్

శ్లో. తప్తహేమ కృతం దేవి గృహాణత్వం శుభప్రదే

ఉపవీత మిదం దేవీ గృహాణత్వం శుభప్రదే.

శ్రీ పోలేరమ్మ దేవతాయై నమః యజ్ఞోపవీతం సమర్పయామి.

శ్రీగంధం :

గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్. ఈశ్వరీగం సర్వభూతానాం త్వామిహోపహ్వయే శ్రియమ్.

శ్లో.శ్రీగంధం చందనోన్మిశ్రం కుంకుమాగరు సంయుతం

కర్పూరేణ్ చ సంయుక్తం విలేపయ సురేశ్వరి.

శ్రీ పోలేరమ్మ దేవతాయై నమః శ్రీగంధం సమర్పయామి.

ఆభరణం :

మనసః కామమాకూతిం వాచస్సత్యమశీమహి పశూనాగం రూపమన్నస్య మయిశ్రీ శ్రయతాం యశః.

శ్లో. కేయూర కఙ్కణేదివ్యే హారనూపుర మేఖలాః విభూషణాన్య

మూల్యాని గృహాణ ఋషిపూజితే ఆభరణాని సమర్పయామి.

శ్రీ పోలేరమ్మ దేవతాయై నమః సకల అభరణార్ధం అక్షతాన్ సమర్పయామి.

పుష్పాన్:

కర్దమేన ప్రజాభూతా మయి సంభవ కర్దమ, శ్రియంవాసయ మేకులేమాతరం పద్మమాలినీమ్.

శ్లో.త్వత్పాదపద్మాయుగళే ప్రణతం క్షేమగాయనమ్

ప్రతి గృహ్యాక్షతాన్ దేవి దేహి మహ్యం మహావరమ్.

శ్రీ పోలేరమ్మ దేవతాయై నమః కుంకుమపుష్పాక్షతాన్ సమర్పయామి.

శ్లో.కల్హారోత్పల మల్లికా మరువకైః సౌవర్ణ పంకేరుహైః

జాజి చంపకమాలతీ వకుళకైః మందార కుందాదిభిః

కేతక్యాకర వీరకైః బహువిధైః క్లప్తాస్రజోమాలికాః

సంకల్పేన సమర్పయామి వరదే సంతుష్టయే కల్ప్యతామ్.

శ్రీ పోలేరమ్మ దేవతాయై నమః పుష్పమాలా ధారయామి

అధాంగపూజ:

దుర్గాయైనమః ----- పాదౌ పూజయామి,
జయిత్యైనమః ----- గుల్ఫౌపూజయామి,
మంగళాయైనమః----జానునీపూజయామి,
కాళ్యైనమః ------ ఊరూపూజయామి,
సర్వఋషి పత్నీ భిఃపూజితాయైనమః-- కటింపూజయామి,
జన్మాహీనాయైనమః ----- జఘనంపూజయామి,
గమ్భిరనాభయైనమః ----- నాభిం పూజయామి,
హరిపూజ్యాయైనమః ---- ఉదరం పూజయామి,
కౌమార్యైనమః -----హృదయం పూజయామి,
మదరలోక మాత్రేనమః -- స్తనౌ పూజయామి,
స్కంధమాత్రేనమః ---- భుజద్వయం పూజయామి,
అభయప్రదాయైనమః ----- దక్షిణహస్తౌ పూజయామి,
పుస్తకధారిణ్యైనమః ----- వామహస్తౌ పూజయామి,
స్వధాయైనమః ----- కంఠం పూజయామి,
మహిషాసుర మర్దిన్యైనమః --- నేత్రౌ పూజయామి,
సింహవాహనాయై నమః --- ముఖం పూజయామి,
శివాయైనమః ------ లలాటం పూజయామి,
కమార్యైనమః -- శిరః పూజయామి,
మహాదేవ్యైనమః --సర్వాణ్యంగాని పూజయామి.

శ్రీ పోలేరమ్మ అష్టోత్తర శతనామావళి

ఓం శ్రీ పోలేరమ్మ నమ:
ఓం నాగేంద్ర పోలేరమ్మ నమ:
ఓం సువర్ణాది స్వరూపిణ్యై నమ:
ధనలక్ష్మి పోలేరమ్మ నమ:
ధాన్యం కురిపించే పోలేరమ్మ నమ:
ఓం మహాశక్తియే నమ:
సువర్ణాది ప్రదాత్ర్యై నమః
పుత్ర పౌత్ర ప్రదాయై నమః
దాంపత్య దాయిన్యై నమః
సంతాన లక్ష్మి రూపాయే నమః

బుద్ధి శుద్ధి ప్రదాత్ర్యై నమః
సంతాన వరదాయిన్యై నమః
వరసంతాన ప్రదాయై నమ:
సౌశీల్య గుణవర్ధియ్యై నమః
భాగ్య భోగ విధాయిన్యై నమః
సౌభాగ్య భాగ్యదాయై నమః
విద్యానామకృత్యై శుభాయై నమః
విద్యా గౌరవదాయిన్యై నమః
జ్ఞాన విద్యాను దాయిన్యై నమః
భోగ విద్యా ప్రదాత్ర్యై నమః
మహాదేవ్యై నమ:
శుభావహాయై నమ:
సర్వ దిక్పాల పూజితాయై నమః
వర సౌభాగ్య దాయిన్యై నమః
భక్త రక్షణ తత్పరాయై నమః
సర్వశక్తి స్వరూపాయై నమ:
సర్వసిద్ధి ప్రదాయిన్యై నమః
సర్వలోకేశ్వరేశ్వరి నమః
సర్వలోక సమర్చ్యాయై నమః
పుణ్య రూపిణ్యి నమ:
జ్ఞాన విజ్ఞాన జనన్యై నమః
తత్తజ్ఞాన స్వరూపిణ్య నమః
సర్వ కల్మష సంహర్యై నమః
స్మర కోటి సమ ప్రభాయై నమః
పాపారణ్య దవానలాయై నమః
క్షీరబ్ధి తనయాయై నమః
సంసార దు:ఖ శమన్యై నమః
మధుర స్వరాయై నమః
భుక్తి ముక్తి ఫల ప్రదాయై నమః
సర్వ బంధవిమోక్త్రీ నమః
రక్షో విధ్వంసకార కాయ నమః
గంధర్వ విద్యాతత్వ జ్ఞాయ నమః
చిరంజీవియే నమః

పంచవక్రాయ నమ:
కోటి సూర్య సమప్రభాయ నమః
మార్గశిర లక్ష్మీవారమేయే నమః
శేషాయ నమ:
శ్రీ పోలేరమ్మ పుత్రాయ నమః
నాగేంద్ర చర్మధరాయ నమః
నాగేంద్ర వలయాయ నమః
నాగేంద్ర కుండలాయ నమః
కామరూపిణ్యే నమ:
కామదాయిన్యై నమ:
కులదేవతాయై నమ:
తాంబూలకబళోదంచత్క పోలతలశోభిన్యై నమః
శ్రీ స్వరూపిణ్యై నమ:
సౌభాగ్య జాత శృంగార మధ్యమాయే నమ:
చండముండ నిశుంభాది ఖండనాయై నమ:
దేవకన్యాయై నమ:
ఓం శక్తి పూజయే నమ:
నిత్య స్వరూపిణ్యై నమః
మధుప్రియాయై నమ:
కళ్యాణ్యై నమః
సృష్టి రూపాయై నమ:
అంబాయై నమ:
శుభప్రదాయై నమ:
వర మంత్రాయ నమ:
కాళీకాయై నమ:
మేధాయై నమ:
త్రిగుణాయై నమ:
శ్వేతాననాయై నమః
రూప సౌభాగ్య దాయిన్యై నమః
మహా నేత్రాయై నమ:
మహా పుత్రాయై నమ:
రతి ప్రియాయై నమ:
చంద్రకోటి శుచిస్మితాయై నమః

నాగ ధారిణ్యై నమ:
కాలమృత్యుభయంకరాయ నమ:
అకాల మృత్యు సంహర్త్రే నమ:
భుక్తి ముక్తి ప్రదాయ నమః
నవనాగ సమారాధ్యాయ నమః
హ్రీంబీజాక్షర పాలాయ నమ:
సర్వ మంత్ర స్వరూపాయ నమ:
సర్వ యంత్ర స్వరూపిణే నమః
కుటుంబ వృద్ధిధాయ నమః
ఆనంద రూపిణీ నమ:
నాగరాజాయ నమ:
నాగకేశాయ నమ:
యోగక్షేమ వహాయ నమః
అనాధ నాధాయ నమః
బంధ విమోచనాయ నమ:
శ్రీ అభరణాయ నాగేంద్రయ నమః
ఇష్టసిద్ధి ప్రదాయకాయై నమః
కళాధరాయై నమ:
చంద్రవర్ణాయై నమ:
సర్వాభరణ భూషితాయై నమః
జ్వాలా నైత్రే నమః
విశ్వాంబాయై నమః
ఐశ్వర్యా సనాయై నమ:
నాగానాధాఖ్య వర్ణితాయ నమః
సర్వపాప నివారకాయ నమః
జ్యోతిరింగాధ్యక్షాయ నమః
సర్వ పూజితాయ నమః
మోక్షప్రదాయనమ:
విశ్వరూపాయ నమః
కల్పవృక్ష స్వరూపాయ నమః
బ్రహ్మాది దేవనినుతాయై నమః
సర్వధర్మ స్వరూపిణ్యై నమః
ఓం శ్రీ పోలేరమ్మ దేవతాయ నమః అష్టోత్తర శతనామావళి పూజాం సమర్పయామి

ధూపం:

ఆప్రస్రజన్తు స్నిగ్ధానిచిక్లీత వసమేగృహేనిచదేవీం మాతరం శ్రియం వాసయమేకులే.

శ్లో.వనస్పతిరసైర్దివ్యైర్గంధాద్యైః సుమనోహరైఃౖ,

కపిలాఘృత సంయుక్తో ధూపోయం ప్రతి గృహ్యతాం.

శ్రీ పోలేరమ్మ దేవతాయై ధూపమాఘ్రాపయామి.

దీపం:

ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం సువర్ణాం హేమమాలినీమ్,సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ.

శ్లో.సాజ్యం త్రి వర్తి సంయుక్తం వహ్నా నా యోజితం ప్రియం

గృహణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహ

శ్రీ పోలేరమ్మ దేవతాయై దీపం దర్శయామి

ధూప దీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

నైవేద్యం :

ఆర్ద్రాం యఃౖ కరనీమ్ యస్టమ్ పింగలాం పద్మమాలినీమ్

చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ.

శ్లో. భక్ష్యం భోజ్యం చ లేహ్యం చ చొష్యం పానీయమేవచ

ఇదం గృహణ నైవేద్యం మయాదత్తం సురేశ్వరి

శ్రీ పోలేరమ్మ దేవతాయై నైవేద్యం సమర్పయామి.

నైవేద్యమునకు వండిన పధార్ధములపై కలశోదకములను జల్లి, నైవేద్యం పెట్టవలెను ప్రాణాయస్వాహా, అపానాయస్వాహా, వ్యానాయస్వాహా, ఉదానాయస్వాహా, సమానాయస్వాహా,అని కుడిచేతిలో పుష్పముంచుకొని సమర్పణ చేయవలయును.అమృతాపిధానమసి, ఉత్తరాపోశనం సమర్పయామి, హసౌప్రక్షాళయామి,పాదౌప్రక్షాళయామి, శుద్దాచమనీయం సమర్పయామి. అని అయిదు పర్యాయములు పుష్పముతోనుదకమునుంచవలయును.

తామ్బూలం:

తాంమ ఆవహ జాతవేదో లక్ష్మీమనపగామినీమ్.యస్యాం హిరణ్యం ప్రభూతం గావో దాస్యో శ్వాన్ విన్దేయం పురుషానహమ్.

శ్లో.పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం, కర్పూరచూర్ణ సం యుక్తం తాంబూలం ప్రతి గృహ్యతాం. శ్రీ పోలేరమ్మ దేవతాయై తామ్బూలం సమర్పయామి.

నీరాజనం :

హిరణ్యపాత్రంమధోఃౖ పూర్వం దధాతిమధవ్యోసానీతి ఏకధా, బ్రాహ్మణ ఉపహరతి, ఏకధైవయజమాన ఆయుస్తేజో దధాతి. సామ్రాజ్యం భోజ్యం స్వరాజ్యం వైరాజ్యం పారమేష్ట్యగం రాజ్యం మహారాజ్యం మాధిపత్యమయం శ్రీ పోలేరమ్మ దేవతాయై కర్పూర నీరాజనం దర్సయామి.

నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

మంత్రపుష్పం:

శ్లో. సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే,
శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే.
జాతవేదసే సునవామసోమమరాతీయతో విదహతీవేదః సనఃపర్ష దతిదుర్గాణి విశ్వా నావేవసిందుం దురితాత్యగ్నిః తామగ్నివర్ణాం తపసాజ్వలంతీం వైరోచనీం కర్మఫలేషు జుష్టామ్, దుర్గాం దేవీగం శరణమహం ప్రపద్యే సుతరసి తరసేనమః, అగ్నే త్వం పారయానవ్యో అస్మాన్స్వస్తిభి రతిదుర్గాణి విశ్వా,పూశ్చ పృధ్వీ బహులాన ఉర్వీ భవాతో కాయ తనయాయ శంయోఃవిశ్వానినో దుర్గహ జాతవేద స్సింధంననావా దూరితాతీపర్షి, అగ్నే అత్రివన్మనసా గృణానోస్మాకం బోధ్యవితా పసూనామ్, పృసనానితగం సహమానముగ్ర మగ్నిగం హువేమ ప్రమాత్సధ్దాత్, సనః పర్షదతిదుర్గాణి విశ్వాక్షామద్దేవో అతిదురితాత్యగ్నిఃప్రత్నో శికమిడ్యో అధ్వరేషు సనాచ్చహోతా నన్యశ్చ సత్సి స్వాఞ్చాగ్నే తనువంపిప్రయస్వాస్మభ్యంఞ్చ సౌభగమా యజస్వ, గోభిర్జుష్ట మయుజో నిషిక్తం తవేంద్రవిష్ణో రనుసంఞ్చరేమ, నాకస్యపృష్టమభిసంవసానో వైష్ణ్వీం లోక ఇహ్మాదయంతామ్,కాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహి తన్నో దుర్గిః ప్రచోదయాత్, పోలేరమ్మ దేవతాయై నమః అనేక వేదోక్త సువర్ణదివ్య మంత్రపుష్పం సమర్పయామి.

ప్రదక్షిణ నమస్కారం:

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ,
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః
త్రాహిమాం కృపయాదేవి శరణాగత వత్సల
అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్ కారుణ్య భావేన పోలేరమ్మ రక్షమాం సదా.
(అని మూడుసార్లు ప్రదక్షిణ చేసి పోలేరమ్మ దేవికి నమస్కరించవలయును.)

క్షమాపణం:

శ్లో.మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం మహేశ్వరి తత్సర్వం క్షమ్యతాందేవి పోలేరమ్మ నమోస్తుతే.
అనేన మయాకృత పూజయా భగవతీ సర్వాత్మికాఃపోలేరమ్మదేవతా సుప్రీతా సుప్రన్నా వరదాభవన్తు.(అని అక్షతలు నీళ్లు వదలవలెను.)

శ్రీ పోలేరమ్మ వ్రత కథ

పూర్వం ఉజ్జయిని మహంకాళి పట్టణం నందు సోమయాజులు, సోమిదేవమ్మ దంపతులు కలరు. ఆ దంపతులకు ఏడుగురు కుమారులు,ఏడుగురు కోడళ్లతో, సిరిసంపదలతో తులతూగుతున్నారు. ఏడుగురు కుమారులు వేరుగా కాపురాలు చేయుచుండగా భాద్రపదమాసమునందు కోడళ్లందరిని పిలిపించి, అమ్మా వచ్చే అమావాస్య పొలాల అమావాస్య. ఆ రోజున మీరందరూ పోలేలమ్మ వ్రతం

చేయవలసినది అని ఆమె చెప్పగా, కోడళ్లందరూ ఈ వ్రతాన్ని ఏ విధంగా చేయవలెను అని అడగగా, అమ్మా నేను ఈ వ్రతమును చేసి మీ భర్తలను ఏడుగురిని కంటిని ఈ ఐశ్వర్యం అందువల్లనే మనకు ప్రాప్తించినది. కనుక ఆ రోజున ఉదయాన్నే లేచి ఇల్లు, గడపలు పరిశుభ్రముగా చేసుకొని, ముగ్గులు వేసి స్నానము చేసి శుచిగా బియ్యము నానపోసి, పిండి దంపి కొబ్బరికాయ ముక్కలు తరిగి ఆరిదె వండి, కలగాయ పులుసు అనగా ఏడు జాతుల ముక్కలు వేసి పులుసు వండి మహంకాళి కి పూజ చేసి ఏడు పుల్లగుమ్మిడి ఆకులలో ఆరిదె ఉంచి భక్ష భోజ్య నైవేద్యములును నివేదించి కథ విని అక్షతలు వేసుకొని ప్రసాధమును తీసుకోవలెను. ఈ వ్రతం విధిగా బహునిష్ఠగా చేయవలెను అని చెప్పి పంపెను.

అమావాస్య రోజున ఉదయమున సోమిదేవమ్మ ఏడుగురు కుమారుల ఇంటికి ఏడు మానికల బియ్యం, ఏడు కొబ్బరికాయలను, ఏడు షేర్ల బెల్లమును పంపించినది. అత్తగారు నియమించిన ప్రకారం కోడళ్లందరూ మిక్కిలి నిష్ఠగా ఈ వ్రతము జరుపుతుండగా ఏడవ కోడలు మాత్రం బియ్యం నానవేసి అవి నానాయో లేదో అని కొంచెం నోట్లో వేసుకొనెను. తరువాత పూజ జరుపుకున్నారు తన పసిపిల్లవానిని తీసుకొని కథ వినవలెనని ఉయ్యాల్లో పిల్లవానిని తీసేసరికి చనిపోయి ఉండెను. అంత హా దైవమా ఏమి ఈ గతిపెట్టితివి అని తల్లి తండ్రి దు:ఖపడి తలుపు వేసి పిల్లవాడిని భద్రపరచి వచ్చి దు:ఖపడుచూ ఇంటివద్దనుండిరి. ఉదయాన్నే అత్తగారు కోడళ్ల ఇంటికి వచ్చి చూడగా, అందరు కుమారులు కోడళ్లు మహా సంతోషం తో ఉన్నారు కానీ చిన్న కుమారుడు కోడలు మాత్రం విచారంగా ఉన్నారు. వారి వలన సంగతి తెలుసుకొని విచారించి వెళ్ళారు. అటులనే ఏడు సంవత్సరములు భక్తి లేని పనులు చేసే సరికి ఏడుగురు కుమారులు చనిపోయిరి. ఏడవ సంవత్సరమున చనిపోయిన కుమారుని స్మశానమునందు భద్రపరచి మనకు ఇల్లు ఎందుకు సంసారమెందుకు అని విసిగిపోవుచుండగా విశేషముగా గాలి వర్షం వలన చికాకు పడి ఉబ్బయిని మహంకాళి ఆలయం వద్ద నిలబడిరి. లోపల మహాంకాళి భక్తుల చేత ఇవ్వబడ్డ భక్ష భోజ్యంబులను దూతలు చే వినియోగింపబడుతున్న సమయమునకు ఈ ఇద్దరు ఇట్లు చేరి యుండుట ఎరిగి దూతలను పంపి లోనికి రప్పించి ఈ నడిరేయి మీరు ఇక్కడికి వచ్చుటకు కారణం ఏమి అని అడుగగా వారి వర్తమానం అంతయు వివరంగా మనవి చేసుకొనిరి. అప్పుడా దేవి కనికరించి, నీవు దుర్మార్గురాలవు భక్తి లేకుండా మనసు మెత్తన చేసుకొని కూడని పనులను చేస్తివి కనుక నీకీగతి సంభవించింది. అయినను నీ యందు కనికరం కలిగినిది కనుక ఎక్కడెక్కడ ఏడుగురు పిల్లలను పాతి పెట్టితివో ఏడు గోతులు చూపమని, బంగారు పడ్డల పల్లకినెక్కి దూతల వెంట నడవ రుద్రభూమికి వెళ్లి ఏడు గోతులమీద అక్షతలు చల్లి బంగారు కలశం లో నీళ్లు చల్లి వెండి బెత్తం తో నొక దెబ్బ కొట్టగా, ఏడుగురు కొడుకులు ఆడేవాడొకడు యెగిరేవాడొకడు పాడే వాడొకడు అమ్మా ఆకలి అనేవాడొకడు, మువ్వలవాడొకడు గజ్జలవాడొకడు యిట్లు యేడుగురుకొడుకులు సజీవులగుటజూచి తల్లితండ్రి చాలా ఆశ్చర్యమును పొంది

ఆమెను అనేక విధముల స్తోత్రము చేసిరి, దేవివారిని జూచి యికనైనను మహాభక్తితో నీవ్రతమును చేయుమని ఆజ్ఞాపించి అంతర్ధానమును పొందెను. పిల్లలను వెంటబెట్టుకొని యింటికివచ్చి పుల్లగుమ్మడి ఆకులలోని ప్రసాదము యేడుగురికిచ్చి పిమ్మట శేషమును వారుభయులుతినిరి, ఉదయమునలేచి అత్తగారు మామూలు ప్రకారము యేడింండ్లకు వచ్చేటప్పటికి కడసారపు కోడలు కుమారుడు పిల్లలతో మహానందముగా నుండుట చూచి ఆశ్చర్యమునుబొంది జరిగిన సవిస్తరము వారివల్లవిని చాలాసంతోషించినది. గనుక వారు పట్టిన నోమునే నీవుపట్టినావు భక్తితప్పినా ఫలముతప్పరాదు. కథలోపమైనా వ్రతలోపము కారాదు.

పోలేరమ్మ దేవతా వ్రతకథ సమాప్తం (అక్షతలు అమ్మవారి దగ్గర వేసి శిరస్సు మీద వేసుకోవలెను.)